సర్కారు బడిలో బంగారు భవిష్యత్

- నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రారంభమైన 'బడిబాట'

తాడూరు : ఐతోల్‌లో బడిబాటలో ఉపాధ్యాయులు

కల్వకుర్తి : పంజుగులలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

లింగాల : బడిబాటలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు

కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్, జూన్ 6 : వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. బడి బయట ఉన్న విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించే లక్ష్యంతో గ్రామస్తుల సహకారంతో ఉపాధ్యాయులు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కల్వకుర్తి మండలంలోని పంజుగుల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం ఎల్లయ్యగౌడ్, అమ్మ ఆదర్శకమిటీ, యూత్ కమిటీ, విద్యా కమిటీ, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రుల సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. కల్వకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలు సర్కారు బడులను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎంఈవో బాసునాయక్ కోరారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోపాటు మండలంలోని వేపూర్, బెక్కర, తోటపల్లి గ్రామాల్లోని బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్, తోటపల్లి జెడ్పీ పాఠశాల హెచ్ఎం విజేందర్‌గుప్తా, ఉపాధ్యాయులు గోవర్ధన్, కృష్ణయ్య, కవిత, అఖిల, ఆంజనేయులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

లింగాలలో..

లింగాల, జూన్ 6 : బడీడు పిల్లలను సర్కారు బడిలో చేర్పిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మంగమ్మ, హెచ్ఎం శేఖర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి బడిబాటపై అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పర్వతాలు, ఉపాధ్యాయులు శ్రీను, చాంప్లి, స్వరూప పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జూన్ 6 : తిమ్మాజిపేట మండలంలోని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సమావేశాలు, ర్యాలీ నిర్వహించి బడిబాట కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

అచ్చంపేటరూరల్, జూన్ 6: విద్యతోనే విద్యార్థిని భవిష్యత్ అని బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈవో రామారావు అన్నారు. గురువారం మండలంలోని టంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ముగ్గురు విద్యార్థులను చేర్పించారు. కార్యక్రమానికి ఎంఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందని మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బాడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీయూపీఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులను అడ్మిషన్ తీసుకున్నారు. అంతకుముందు ఎంఆర్‌సీలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, గణేశ్, రఘునాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జూన్ 6 : మండలంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలుర ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని, కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడంతోపాటు ఇంగ్లిష్ మీడియంలోనూ విద్యనందిస్తున్నదని వివరించారు.

తాడూరులో..

తాడూరు, జూన్ 6 : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు శేషగిరి అన్నారు. మండలంలోని ఐతోల్ గ్రామంలోని ఎంపీపీఎస్ హెచ్‌డబ్ల్యూ పాఠశాల ఉపాధ్యాయులు బడీడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించారు. అదేవిధంగా మండలంలోని అంతారం, ఎట్టిధర్‌పల్లి, సిర్సవాడ, ఐతోల్, ఇంద్రకల్ తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

కోడేరు మండలంలో..

కోడేరు, జూన్ 6 : కోడేరుతోపాటు వివిధ గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులతో గురువారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం, ఎత్తం, నర్సాయపల్లి గ్రామాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. బడీడు బాలబాలికలను బడిలో చేర్పించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీలత, కృష్ణయ్య, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

కొల్లాపూర్ పట్టణంలో..

కొల్లాపూర్, జూన్ 6 : పట్టణంలోని గాంధీ జెడ్పీ పాఠశాల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంధ్యారాణి, ఉపాధ్యాయురాలు బంగారు శోభారాణి ఆధ్వర్యంలో గురువారం బాడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గణి తం ఉపాధ్యాయులు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సౌకర్యాలతోపాటు మెరుగైన విద్య అందుతుందన్నారు.

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, జూన్ 6 : బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో జెడ్పీ బాలిక, బాలుర పాఠశాలలతోపాటు ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం బడీడు పిల్లను బడుల్లో చేర్పించాలని ప్రధాన రహదారిపై ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధనతోపాటు, మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను వివరించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : చేగుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కొల్లాపూర్‌లో బాడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

అచ్చంపేటరూరల్ : విద్యార్థులకు అడ్మిషన్ ఇస్తున్న ఎంఈవో

కల్వకుర్తి రూరల్ : వేపూర్‌లో..

చిన్నపాటి వర్షానికే కుంటలుగా మారిన రోడ్డు

అచ్చంపేటటౌన్ : వర్షపునీటితో ప్రధాన రహదారి

అచ్చంపేటటౌన్, జూన్ 6 : చిన్నపాటి వర్షానికి రోడ్లు కుంటలుగా మారాయి. అచ్చంపేట పట్టణంలోని ఉప్పునుంతలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కాలనీలోకి వెళ్లాలంటే నీరు నిలిచి చెరువును తలపిస్తున్నదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గురువారం ఉదయం కురిసిన వర్షానికి ప్రధాన రహదారి మొత్తం నీటితో నిండిపోయి పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు స్పందించి రోడ్డుపై నీరు నిల్వకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లింగాలలో 48.4మి.మీ. వర్షపాతం

లింగాల, జూన్ 6 : మండలంలో బుధవారం రాత్రి 48.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల వ్యవసాయధికారి నాగార్జునరెడ్డి తెలిపారు. భారీ వర్షంతో మండలంలోని ధారారం సమీపంలోని వాగులు పారాయి. వర్షం రాకతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు వేసే పనిలో బిజిబిజీగా ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జూన్ 6 : వరుణుడు కరుణించాడు. కొల్లాపూర్ డివిజన్ పరిధిలో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో దుక్కిన భూముల్లో నీళ్లు నిలిచాయి. పదునుకు వాన కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చే స్తున్నారు. కొల్లాపూర్ మండలంలో 59.4 మి.మీ.లు, పెద్దకొత్తపలిలో 69 మి.మీ.లు, కోడేరు మండలంలో 24.6మి.మీ.లు, పెం ట్లవెల్లి మండలంలో 5. 2 మి.మీ. వర్షపా తం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ముగిసిన సంగీత, నృత్య శిక్షణ శిబిరం

సంగీత నృత్య శిక్షణ ముగింపు వేడుకల్లో పాల్గొన్న స్వర్ణభారతీ కళానిలయం సభ్యులు

అచ్చంపేటటౌన్, జూన్ 6 : స్వర్ణభారతి కళానిలయం నిర్వాహకులు ప్రేమ్‌రాజ్ ఆధ్వర్యంలో వేసవిలో సంగీత, నృత్య శిక్షణా శిబిరం నిర్వహించారు. గురువారం పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బంధం బాల్‌నారాయణ పాల్గొని విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు సత్యనారాయణ, శ్రీశైలం, పెద్ది ఉమారాణి, నీలిమ, రాధిక, విజయ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, ANAM MADHUSUDHAN, Pvt. Employee, R/o. 4-31, Vittipally, Nagarkurnool-509 412, TS. Hence Changed My Name as ERRAM MADHUSUDHAN RAO (All purpose).

NT-327845

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

నాగర్‌కర్నూల్, జూన్ 6 : జిల్లాలో నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ ఉదయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి ఆమె వీసీ ద్వారా రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్-1 పరీక్ష, వానకాల కార్యాచరణ ప్రణాళిక, ఎరువులు, విత్తనాల లభ్యత, మిషన్ భగీరథ ఇంటింటి సర్వే వంటి అంశాలపై వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీసీలో నాగర్‌కర్నూల్ పాల్గొన్న కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తీసుకున్న చర్యల గురించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ప్రభుత్వ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్, టాయిలెట్స్, తాగునీరు ఉండే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 18 గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో 5,221 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, లైజనింగ్, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండడంతోపాటు నిబంధనలు అమలయ్యేలా చూడాల్సిందిగా సూచించామని కలెక్టర్ తెలిపారు. వానకాలం కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి ఎరువులు, విత్తన విక్రయ దుకాణాల్లో స్టాక్ నిల్వల్లో తేడా, ఇతర వివరాల నమోదులో లోటుపాట్లు కలిగిన దుకాణా డీలర్‌పై కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాల్లో వ్యవసాయ, రెవెన్యూ, పో లీస్ అధికారులతో కూడిన బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని కలెక్టర్ వివరించారు. నకి లీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. జిల్లాలోని విద్యార్థులకు పాఠశాలల ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించాలన్న లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని, మహిళా సంఘాలతో యూనిఫామ్ స్టిచ్చింగ్ పూర్తి చేసి సిద్ధం చేశామన్నారు. వీసీలో ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రాలతో రైతులకు సేవలు

- ఏడీఆర్ మల్లారెడ్డి

రైతులను సన్మానిస్తున్న అధికారులు

బిజినేపల్లి, జూన్ 6 : రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పంటలు పండించడంలో ఎన్నోసేవలు అందించామని ఏడీఆర్ మల్లారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ మోహన్ సింగ్ మెహతా ఆధ్వర్యంలో కమిటీ సిఫారసు మేరకు మొట్ట మొదటగా కృషి విజ్ఞాన కేం ద్రాలను 1974 మార్చి 21న తమిళనాడులోని పాండిచేరిలో స్థాపించారని తెలిపారు. దేశ వ్యాప్తంగా 731 కృషి విజ్ఞాన కేంద్రాలను స్థాపించి రైతులకు విస్తారంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న కేవీకే ఆధ్వర్యంలో జిల్లాలోని రైతులకు ఎన్నో సేవలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతుల్లో మెలకువలపై రైతులకు అవగాహన కల్పించమన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, శాస్త్రవేత్తలు, రైతులు ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందాలి

- వ్యవసాయాధికారి కృష్ణయ్య
- ఫర్టిలైజర్ దుకాణాల్లో కొనసాగుతున్న తనిఖీలు

లింగాల : ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏవో నాగార్జునరెడ్డి

అచ్చంపేటటౌన్, జూన్ 6 : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని వ్యవసాయాధికారి కృష్ణయ్య తెలిపారు. గురువారం అచ్చంపేట పట్టణంలో పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి, నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఫర్టిలైజర్స్ దుకాణంలోని రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో ఏఈవో ఎన్ శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

అచ్చంపేటరూరల్, జూన్ 6 : రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోళ్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈవోలు సూచించారు. గురువారం మండలంలోని దండ్యాలతండాలో ఏఈవో రాగ సంధ్య, బొమ్మనపల్లిలో ఏఈవో విజయ్‌కుమార్, పల్కపల్లిలో ఏఈవో లక్ష్మణ్ సింగ్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంలో వస్తున్న మార్పులు, విత్తనాలు, ఎరువులు తదితర వాటిపై అవగాహన కల్పించారు. రైతులు లైసెన్స్ వ్యాపారుల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని ఎక్కడైనా.. ఎవరైనా లూజు విత్తనాలు విక్రయిస్తే వాటిని కొనుగోలు చేయవద్దని, లూజు విత్తనాలు విక్రయించే వారి సమాచారం వ్యవసాయాధికారులకు ఇవ్వాలని సూచించారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపులను వారు తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

బిజినేపల్లి, జూన్ 6 : మండలంలోని పాలెం, బిజినేపల్లి గ్రామాల్లో ఏవో నీతి గురువారం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 370 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. శ్రీరాజానారాయణ ఫర్టిలైజర్, ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల శాం పిళ్లను సేకరించి ల్యాబ్‌కు పరీక్ష నిమిత్తం పంపించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.

లింగాలలో..

లింగాల, జూన్ 6 : రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయధికారి నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అం బట్‌పలిలో ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు అన్నీ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు విత్తనాలు ఎరువులను ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని, అదే విధంగా వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు కూడా లూజు విత్తనాలు కాకుండా లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు తీసుకోవాలని ఆయన సూచించారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నేతలు

వంగూరు, జూన్ 6 : మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన రంగాపూర్ సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ సోదరుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రోగులకు ఎమ్మెల్యే పరామర్శ

అచ్చంపేటటౌన్, జూన్ 6 : అచ్చంపేట ప్రభుత్వ ఏరియా దవాఖానలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్జికల్ క్యాంప్‌లో ఆపరేషన్ చేసుకున్న రోగులను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదటి రోజు సర్జికల్ క్యాంప్‌నకు వచ్చిన 76మందికి శస్త్ర చికిత్సలను పూర్తి చేసినట్లు వైద్య బృందం తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రమేశ్‌చంద్ర, ప్రభు, మహేశ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు

చారకొండ, జూన్ 6: అపర భద్రాదిగా పేరుగాంచిన సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ భూముల్లో అక్రమంగా ఇండ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయం భూముల్లో అక్రమ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ భూముల్లో సర్వే నెం. 327, 328ల్లో అక్రమంగా ఇండ్ల నిర్మాణాలు తొలగించాలని ఇదివరకే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్న వారికి పంచాయతీ కార్యదర్శి మహేశ్ గత వారం రోజుల కింద నోటీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నిర్మించుకున్న ఇండ్లను తొగిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా నర్సరీ, పంచాయతీ రికార్డులు, పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజికవేత్తకు ఘన సన్మానం

వెల్దండ, జూన్ 6 : కల్వకుర్తి పట్టణానికి చెందిన సామాజికవేత్త పూరి సురేశ్‌ను వెల్దండకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు పూరి రమేశ్ ఘనంగా సన్మానించారు. వాసవీ సేవా సమితి ద్వారా పూరి సురేశ్ కొన్ని ఏండ్లుగా పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సాయం, పేదలకు నిత్యావసర సరుకులు ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తించి తమిళనాడుకు చెందిన కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేశారు. అనంతరం సన్మానించి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

8న ధిక్కార కవితా సంకలనం ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 6 : ఈనెల 8వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్‌లో ధిక్కార, మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తి కవిత్వం ఆవిష్కరణ సభ జరుగుతుందని నెలపొడుపు సాహిత్య సాంస్కృతి వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, కార్యదర్శి వహీద్‌ఖాన్ గురువారం ప్రకటనలో తెలిపారు. నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 8న ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశం హాజరై పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. కవులు, కళాకారులు, రచయితలు, బహుజన బంధు మిత్రులు హాజరు కావాలని కోరారు.

24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలి

బల్మూరు, జూన్ 6 : బల్మూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో పాములు, క్రిమికీటకాల బారిన పడి ప్రమాదాలకు గురైతే రాత్రి సమయంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ఈ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో డాక్టర్లను అందుబాటులో ఉంచాలని పలుమార్లు మండల సమావేశంలో సభ్యులు అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినా ఇప్పటి వరకు వైద్యులు, సిబ్బందిని నియమించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బల్మూర్ పీహెచ్‌సీలో 24 గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

శనైశ్చరాలయంలో ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, జూన్ 6 : మండలంలోని వడ్డెమాన్‌లోని శనైశ్చరాలయంలో వైశాఖ అమావాస్యను పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తిల తైలాభిషేకాలు, అర్చనలు చేశారు. దోషాలు తొలగించాలని స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం సమీపంలోని నందీశ్వరాలయంలో పరమశివుడికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ గోపాల్‌రావు, అర్చకులు విశ్వనాథ శాస్త్రి, శాంతకుమార్, ఉమామహేశ్వర్, కమిటీ సభ్యులు వీరశేఖర్, గోపాల్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.